జాతీయ తెలుగు దినపత్రిక
RNI - TGTEL/25/A0348


# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు




| శుక్రవారం 13 ఫిబ్రవరి 2026 | పేజీలు : 04 | వెల : రూ 2/- | సంపుటి : 1 సంచిక 257 | ప్రచురణ : తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : కాసే అమృత |
|---|---|---|---|---|---|

## తెలంగాణలో పెరుగుతున్న ఎండలు: అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచన



సందేశం టైమ్స్ ప్రతినిధి, రవికుమార్: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో పెను మార్పులు సంభవిస్తున్నాయి, ఫిబ్రవరి రెండో వారం నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండటంతో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి నాలుగు డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి; రానున్న ఐదు రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని, ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని వాతావరణ కేంద్రం హెచ్చరించింది; పెరిగిన ఎండల దృష్ట్యా పాఠశాలల పని వేళల్లో మార్పులు చేసే దిశగా విద్యాశాఖ ఆలోచిస్తుండగా, వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య శాఖ సూచించింది; ఇప్పటికే రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ కూలీలకు ఎండ తగలకుండా పని ప్రదేశాల్లో నీడ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది; పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావం పంటలపై కూడా పడే అవకాశం ఉండటంతో రైతులు తగిన సాగు నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలని వ్యవసాయాధికారులు కోరుతున్నారు.

## రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

### గాంధీ సరోవర్ శంకుస్థాపనకు రాజ్‌నాథ్ సింగ్‌ను ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి



సందేశం టైమ్స్, హైదరాబాద్, 13-02-2026: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలుసుకొని ఫిబ్రవరి చివరి వారంలో నిర్వహించనున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావాలని వినతిపెట్టారు. ఈ కార్యక్రమం ఈసా–మూసీ నదుల సంగమ స్థలంలో చేపడుతున్నట్లు వివరించిన సీఎం, 1948 ఫిబ్రవరిలో మహాత్మా గాంధీ చితభస్మాన్ని ఇదే ఈసా–మూసీ సంగమ స్థలంలో నిమజ్జనం చేసిన చారిత్రక ప్రాధాన్యతను కేంద్ర మంత్రికి తెలియజేశారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగానే గాంధీ సరోవర్ ప్రాజెక్టును అమలు చేస్తున్నామని, బాపూఘాట్‌ను ప్రపంచ స్థాయి విద్యా, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, పర్యావరణ చిహ్నంగా తీర్చిదిద్దనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి రాజ్‌నాథ్ సింగ్‌కు వివరించారు.

## భారీ పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాల నివారణకు ఉమ్మడి తనిఖీ బృందాలు – సీఎస్ ఆదేశాలు

సందేశం టైమ్స్, హైదరాబాద్, 13-02-2026: భారీ పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాల నివారణతో పాటు కార్మికుల భద్రతకు ప్రభుత్వ యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు ఉన్నతాధికారులను ఆదేశించారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, చర్యలపై స్పష్టమైన మాన్యువల్‌ను సిద్ధం చేయాలని సూచించారు. గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సిగాచి ఇండస్ట్రీస్‌లో జరిగిన దుర్ఘటనపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, మరణించిన కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లింపులు, కోర్టు కేసుల పురోగతిని సంబంధిత శాఖలతో సీఎస్ సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ, మధ్యతర, చిన్నతరహా పరిశ్రమల్లో రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో వివిధ విభాగాల సమన్వయంతో జాయింట్ ఇన్స్పెక్షన్ టీమ్స్ ఏర్పాటు చేసి రెగ్యులర్ మానిటరింగ్‌తో తనిఖీలు నిర్వహించాలని, జిల్లా స్థాయిలో రెవెన్యూ, పోలీస్, పరిశ్రమలు, కార్మిక, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, కాలుష్య నియంత్రణ మండలి శాఖల అధికారులతో బృందాలు ఏర్పాటు చేసి తనిఖీ వివరాలను ఆన్‌లైన్ డాష్‌బోర్డ్‌లో పొందుపరచాలని సూచించారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు, భద్రతా ఆడిట్‌లు, కార్మికుల భద్రతకు శిక్షణా కార్యక్రమాలు చేపట్టి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను స్పష్టం చేశారు.

## ప్రేమ వివాహం కేసులో గర్భిణీ మహిళ రక్షణకు తక్షణ చర్యలు

సందేశం టైమ్స్, హైదరాబాద్, 13-02-2026: ప్రేమ వివాహం అనంతరం గర్భస్రావానికి బలవంతం చేసిన ఘటనలో గర్భిణీ మహిళకు తక్షణ రక్షణ కల్పిస్తూ పోలీసు చర్యలు తీసుకోవాలని తెలంగాణ మానవ హక్కుల కమిషన్ ఆదేశించింది. గౌరవ డా. జస్టిస్ షమీమ్ అక్తర్ అధ్యక్షతన 12-02-2026న నిర్వహించిన విచారణలో, 30-01-2026న యాదగిరిగుట్ట ఆలయంలో భాగ్యతో లవ్ మ్యారేజ్ చేసుకున్న మహేష్ ఫిర్యాదును కమిషన్ పరిశీలించింది. వివాహానికి వ్యతిరేకంగా ఉన్న ఆమె తండ్రి, బావ కలిసి కల్వకుర్తి సమీపంలోని ఆసుపత్రిలో ఆమె నాలుగు నెలల గర్భాన్ని బలవంతంగా తొలగించేందుకు ప్రయత్నించారని, తీవ్ర ఒత్తిడి కారణంగా ఆమె ఆత్మహత్యకు కూడా యత్నించిందని, ఈ ఘటనపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం ద్వారా నిర్లక్ష్యం చూపినట్లు ఫిర్యాదులో పేర్కొనడాన్ని కమిషన్ తీవ్రంగా పరిగణించింది. మహిళ స్వేచ్ఛా, స్వచ్ఛంద సమ్మతి లేకుండా గర్భస్రావం చేయడం చట్టపరంగా తీవ్రమైన నేరమని స్పష్టం చేసిన కమిషన్, కల్వకుర్తి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్, వంగూరు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోలను తక్షణమే ఫిర్యాదుపై స్పందించి చట్టప్రకారం చర్యలు చేపట్టాలని, నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో వ్యవహారాన్ని పరిశీలించాలని ఆదేశించింది. ఈ అంశంపై 26-02-2026 నాటికి సమగ్ర నివేదిక సమర్పించాలని, సంబంధిత అధికారులకు అత్యవసరంగా ఉత్తర్వులు తెలియజేయాలని తెలంగాణ మానవ హక్కుల కమిషన్ స్పష్టం చేసింది.

## సీఎం కప్–2025 కబడ్డీ పోటీలు సూర్యాపేట జిల్లాలో నిర్వహణ




సందేశం టైమ్స్, సూర్యాపేట, 13-02-2026: తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్–2025 (25వ ఎడిషన్)లో భాగంగా కబడ్డీ పోటీలను సూర్యాపేట జిల్లాలో నిర్వహించనున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి వెంకటేష్ రెడ్డి తెలిపారు. జిల్లా స్థాయిలో బాలబాలికల విభాగాల్లో జరిగే ఈ పోటీలు జిల్లాలోని వివిధ మండల కేంద్రాలు, పట్టణాల్లో 16-02-2026 మరియు 17-02-2026 తేదీల్లో జరగనున్నాయని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల నుంచి ఎంపికైన జట్లు పాల్గొననున్న ఈ క్రీడా పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల ప్రారంభ కార్యక్రమం 16-02-2026 ఉదయం 9 గంటలకు నిర్వహించనుండగా, అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, క్రీడాకారులు, కోచ్‌లు, నిర్వాహకులు సమన్వయంతో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మార్చి 1 నుంచి లైసెన్స్ లేనివారిపై కఠిన చర్యలు



సందేశం టైమ్స్, హైదరాబాద్, 13-02-2026: తెలంగాణలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు మార్చి 1 నుంచి డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనదారులపై కఠిన చర్యలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నారని, వాహనం నడుపుతున్న ప్రతి వ్యక్తి తప్పనిసరిగా ఒరిజినల్ లేదా డిజిటల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. లైసెన్స్ లేకుండా పట్టుబడితే భారీ జరిమానాతో పాటు వాహనం సీజ్ చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. అలాగే లైసెన్స్ లేని వ్యక్తికి వాహనం అప్పగించిన యజమాని కూడా బాధ్యుడవుతాడని, అలాంటి సందర్భాల్లో ప్రమాదం జరిగితే ఇన్సూరెన్స్ క్లెయిమ్ కూడా వర్తించదని ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు.

## తెలంగాణ అదనపు ధాన్యాన్ని ఎఫ్‌సీఐ సేకరించాలి: కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి



సందేశం టైమ్స్ (రిపోర్టర్: శెట్టి వెంకటేష్): తెలంగాణ రాష్ట్రంలో 2025-26 వానాకాలం సీజన్‌లో సేకరించిన అదనపు ధాన్యాన్ని భారత ఆహార సంస్థ (FCI) ద్వారా సేకరించాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషికి విజ్ఞప్తి చేశారు; ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి కేంద్ర మంత్రి నివాసంలో భేటీ అయ్యారు. వానాకాలం పంటకు సంబంధించి గతంలో అనుమతించిన 53.73 లక్షల మెట్రిక్ టన్నులకు అదనంగా, రాష్ట్రంలో భారీ దిగుబడి రావడంతో సేకరించిన మరో 18 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 10 శాతం నూకతో ఎఫ్‌సీఐ తీసుకోవాలని కోరారు; అదేవిధంగా 2024-25 యాసంగి పంటకు సంబంధించి 5 శాతం నూకతో అదనంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ మిల్లింగ్‌కు అనుమతి ఇవ్వాలని, ప్రస్తుతం ఫిబ్రవరి 28తో ముగియనున్న కస్టమ్స్ మిల్లింగ్ రైస్ గడువును మరో రెండు నెలలు పొడిగించాలని విన్నవించారు. పాత బకాయిల అంశాన్ని కూడా ప్రస్తావించిన ముఖ్యమంత్రి, 2014-15 వానాకాలం నాటి అదనపు లెవీ సేకరణకు సంబంధించి రావాల్సిన రూ. 1,468.94 కోట్లు, అలాగే ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యం బకాయిలు రూ. 343.27 కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరారు; నాటి ధాన్యం సేకరణ కోసం తీసుకున్న రుణంపై వడ్డీ భారం రూ. 2 వేల కోట్లు దాటిందని కేంద్ర మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్ మరియు పలువురు ఉన్నతాధికారులు పాల్గొని రాష్ట్ర ప్రయోజనాలపై చర్చించారు.

## వ్యవసాయ, గ్రామీణ పరివర్తనలో పార్వతీపురం మన్యం ముందడుగు: సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై భారీ వర్క్‌షాప్



సందేశం టైమ్స్ (రిపోర్టర్: శెట్టి వెంకటేష్): పార్వతీపురం మన్యం జిల్లాలో వ్యవసాయ వృద్ధిని వేగవంతం చేస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే లక్ష్యంతో సాలూరు బ్లాక్ పరిధిలోని మామిడిపల్లిలో 'సమగ్ర జిల్లా వ్యవసాయ-గ్రామీణ పరివర్తన ప్రణాళిక' (DARTP) వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించబడింది; నితి ఆయోగ్ అభివృద్ధి దార్శనికతకు అనుగుణంగా, అగ్రికల్చర్ టెక్నాలజీ డివిజన్ ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ నీలం పటేల్ మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ సదస్సులో వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి పక్కా రోడ్‌మ్యాప్‌ను రూపొందించారు. ఈ ప్రణాళికలో భాగంగా ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయ ధృవీకరణ (NPOP)కు పెద్దపీట వేయడంతో పాటు, షేడ్-నెట్ పంటలు, కోకో, ఆయిల్ పామ్, కొబ్బరి వంటి వాణిజ్య పంటలను ప్రోత్సహించడం మరియు అధిక ఆదాయాన్నిచ్చే జి-9 రకం అరటి సాగుపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు; అలాగే జీడిమామిడి తోటల పునరుద్ధరణ, అంతర పంటల సాగుతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్, తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల సాగు మరియు జ్యూట్ యూనిట్ల వంటి గ్రామీణ పరిశ్రమల స్థాపన ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని నిర్ణయించారు. కేవీకే నిపుణులు, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం (ANGRAU) సాంకేతిక సహకారంతో క్షేత్రస్థాయి సిబ్బందికి, రైతులకు శిక్షణ ఇచ్చి, రైతు ఉత్పత్తిదారుల సంఘాలను (FPOs) బలోపేతం చేస్తూ మార్కెట్ అనుసంధానతను పెంచడం ద్వారా పార్వతీపురం మన్యం జిల్లాను ఒక మోడల్ అగ్రి-రూరల్ ట్రాన్స్‌ఫర్మేషన్ జిల్లాగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం.



# 44 వేలకుపైగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు – ప్రక్రియ మరింత పారదర్శకంగా అర్హులందరికీ న్యాయం: మంత్రి పొంగులేటి

సందేశం టైమ్స్, హైదరాబాద్ (హైదరాబాద్ ప్రతినిధి), 13-02-2026: రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని పేర్కొన్నారు. గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీఎం సీపీఆర్‌వో జి. మల్సూర్‌లతో అక్రిడిటేషన్ కార్డుల జారీ విధానం, అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటు తదితర అంశాలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించి, ప్రక్రియ మరింత పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు దిశానిర్దేశం చేశారు. అక్రిడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి ప్రభుత్వం తొలుత జీఓ 252 జారీ చేసి, జర్నలిస్టు సంఘాల సూచనలు పరిగణనలోకి తీసుకుని సవరణలతో జీఓ 103ను అమలు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ మార్పుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా విభాగాల్లో మొత్తం 44,706 అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసే అవకాశం కలుగుతుందని వెల్లడించారు. గతంలో సుమారు 23 వేల మందికే అక్రిడిటేషన్ ఉండగా, తాజా నిర్ణయంతో దాదాపు 21 వేలకుపైగా అదనంగా కార్డులు పెరుగుతాయని వివరించారు. 2.50 లక్షలకుపైగా సర్క్యులేషన్ ఉన్న 8 పత్రికలకు 6,256, 75 వేల నుంచి 2.50 లక్షల వరకు సర్క్యులేషన్ ఉన్న 24 పత్రికలకు 17,784, 25,001 నుంచి 75 వేల వరకు ఉన్న 30 పత్రికలకు 3,390, 15,001 నుంచి 25,000 వరకు సర్క్యులేషన్ ఉన్న 169 చిన్న పత్రికలకు 11,661, 15 వేలలోపు సర్క్యులేషన్ ఉన్న 113 చిన్న పత్రికలకు 226, పీరియాడికల్స్‌కు 624, 20 న్యూస్ ఏజెన్సీలకు 68 అక్రిడిటేషన్‌లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అలాగే 21 శాటిలైట్ ఛానళ్లకు 4,431, 8 జాతీయ ఛానళ్లకు 32, 100 లోకల్ కేబుల్ ఛానళ్లకు 200, డిజిటల్ మీడియాకు 10 కార్డులు కేటాయించినట్లు, ఇందులో రాష్ట్ర, జిల్లా స్థాయిలో 16,056, నియోజకవర్గ, మండల స్థాయిలో 28,650 అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, అవసరాన్ని బట్టి మరోసారి సమావేశమై తదుపరి చర్యలు తీసుకుంటామని, ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా ప్రతినిధుల గౌరవం, భద్రత, సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

# బంజారా భవన్‌లో ఘనంగా సేవాలాల్ జయంతి గిరిజన సంక్షేమ మంత్రి లక్ష్మణ్ కుమార్

సందేశం టైమ్స్, హైదరాబాద్ (హైదరాబాద్ ప్రతినిధి), 13-02-2026: ఈ నెల 15వ తేదీ ఉదయం 11 గంటలకు హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని సేవాలాల్ బంజారా భవన్‌లో లంబాడీ గిరిజనుల సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ జయంతి కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, రాష్ట్రానికి చెందిన గిరిజన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక కార్పొరేటర్లు తదితర ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా లంబాడీ గిరిజన సంప్రదాయ పద్ధతిలో సంత్ సేవాలాల్ ఆరాధన కార్యక్రమాలు, గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 2024లో జరిగిన సేవాలాల్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి వేడుకల ఖర్చును రూ. కోటి నుంచి రూ. రెండు కోట్లకు పెంచడమే కాకుండా, బంజారా ఉద్యోగులకు ఫిబ్రవరి 15న ప్రత్యేక సెలవు మంజూరు చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఈ నెల 15 నుంచి 21 వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, అన్ని ఎమ్మెల్యే నియోజకవర్గాల్లో జరిగే సేవాలాల్ జయంతి ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం రూ. రెండు కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. గిరిజన ప్రజలు, ప్రజాప్రతినిధులు, మీడియా మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి కోరారు

# మహిళల హక్కులు, భద్రతపై అవగాహన కార్యక్రమం







సందేశం టైమ్స్, బీరంగూడ-పటాన్‌చెరువు, 13-02-2026: జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికార కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో (BBBP) కార్యక్రమంలో భాగంగా బీరంగూడలోని శక్తి సదన్‌లో టైలరింగ్ శిక్షణ పొందుతున్న మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి కమ్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యురాలు శ్రీమతి సౌజన్య మాట్లాడుతూ మహిళల హక్కులు, భద్రతకు సంబంధించిన అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోష్ చట్టం, పేరెంటల్ కేర్, గృహ హింస నిరోధక చట్టం (డీవీ యాక్ట్), సైబర్ క్రైమ్స్, సైబర్ ఫ్రాడ్స్, ఆర్థిక స్వావలంబన, పోక్సో చట్టం తదితర అంశాలను వివరించారు. అలాగే స్వధార్ గృహంలో ఉన్న ఇన్‌మేట్స్‌కు బీబీబీపీ ఎంపవర్‌మెంట్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శక్తి సదన్ ఇన్‌చార్జి సుజాత, డీఎంసీ పల్లవి, జీఎస్ విశాలతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# ST బాలుర ఆశ్రమంలో పోషణ, భద్రతపై అవగాహన కార్యక్రమం





సందేశం టైమ్స్, బీరంగూడ (పటాన్చెరువు), ఫిబ్రవరి 13 : సంగారెడ్డి జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గురుకుల బాలుర ST ఆశ్రమ పాఠశాల, నాయకన్‌పేట మండలంలోని బీరంగూడలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమంలో ఉన్న విద్యార్థులకు పోషణ, ఆరోగ్యం, భద్రత అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, APO (ITDA – Plain Area) మాట్లాడుతూ ఆశ్రమాల్లో పిల్లల పోషకాహారం నాణ్యత, ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల ఆహారం, పరిశుభ్రత చాలా ముఖ్యమని సూచించారు. అలాగే పిల్లల భద్రతకు సంబంధించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, చట్టాలు, సంక్షేమ పథకాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఆశ్రమ సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అవసరమైన సూచనలు చేశారు

# పురపాలక సంస్థల ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్


## ఓట్ల లెక్కింపుపై రిటర్నింగ్ అధికారులకు ప్రత్యేక శిక్షణ, కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు





సందేశం టైమ్స్, సూర్యాపేట, ఫిబ్రవరి 13 : 13వ తేదీన నిర్వహించనున్న పురపాలక సంస్థల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియపై రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్‌వైజర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, కౌంటింగ్ కేంద్రాల్లో పాటించాల్సిన నియమావళి, టేబుల్‌వైజ్ కౌంటింగ్ విధానం, బ్యాలెట్ పేపర్ల వేరు చేయడం, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు విధానాలపై సమగ్ర అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రతి రౌండ్ లెక్కింపు పూర్తయ్యాక ఫలితాలను నమోదు చేసి అభ్యర్థుల ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని, పరిశీలకుల అనుమతితోనే విజేతలను ప్రకటించాలని అధికారులకు సూచించారు. లెక్కింపు కేంద్రాల వద్ద భద్రత పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు, గుర్తింపు కార్డు కలిగినవారికే అనుమతి ఉంటుందని, సీసీ కెమెరాల పర్యవేక్షణలో కౌంటింగ్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. జనరల్ అబ్జర్వర్ పాండా దాస్ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, వ్యాలిడ్, ఇన్‌వ్యాలిడ్ ఓట్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఒకసారి తీసుకున్న నిర్ణయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చరాదని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్ ఆర్డీవోలు వేణు మాధవరావు, సూర్యనారాయణ, శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్లు, తాసిల్దారులు, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి





సందేశం టైమ్స్, సూర్యాపేట, ఫిబ్రవరి 13: మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపును సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన లెక్కింపు గదులు, స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతను జిల్లా ఎస్పీ నరసింహతో కలిసి పరిశీలించిన కలెక్టర్, ఎక్కడా ఎలాంటి లోపాలు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. అధికారుల ద్వారా జారీ చేసిన గుర్తింపు కార్డులు కలిగిన అభ్యర్థులు, ఏజెంట్లకే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతి ఉంటుందని, లెక్కింపు గదుల్లో క్రమశిక్షణ పాటించాలని సూచించారు. సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్ మున్సిపాలిటీలకు మూడు చొప్పున, తిరుమలగిరి, నేరేడుచర్ల మున్సిపాలిటీలకు రెండు చొప్పున మొత్తం 13 లెక్కింపు గదులు ఏర్పాటు చేసి, వార్డులు-బ్యాలెట్ల ఆధారంగా టేబుళ్లు కేటాయించినట్లు తెలిపారు. లెక్కింపు గదుల్లో బారికేడింగ్, సీసీటీవీ నిఘా ఏర్పాటు చేయడంతో పాటు సిరా సీసాలు, వాటర్ బాటిళ్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ లెక్కింపు కేంద్రం వద్ద ఐదు అంచెల పోలీసు భద్రత ఏర్పాటు చేశామని, ప్రత్యేక పార్కింగ్ సదుపాయాలు కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్, డీఎస్పీ ప్రసన్నకుమార్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎమ్మార్వో కృష్ణయ్య తదితర ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# ఎస్‌జీటీయూ సంగారెడ్డి జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

సందేశం టైమ్స్, సంగారెడ్డి, ఫిబ్రవరి 13: ఎస్‌జీటీయూ (స్టేట్ గవర్నమెంట్ టీచర్స్ యూనియన్) సంగారెడ్డి జిల్లా క్యాలెండర్‌ను జిల్లా విద్యాధికారి శ్రీ వెంకటేశ్వర్లు కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి కార్యదర్శి లింబాజీ, జిల్లా సైన్స్ కేంద్రం అధికారి సిద్ధా రెడ్డి, జహీరాబాద్ మండల విద్యాధికారి మానయ్య పాల్గొన్నారు. అలాగే ఎస్‌జీటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల కిష్టయ్య, రాష్ట్ర కార్యదర్శి అమృత్, జిల్లా మహిళా అధ్యక్షురాలు అరికెల నళిని, జిల్లా నాయకులు వసంత్, ఎమ్‌డీ యూసుఫ్, శివకుమార్, నారాయణ, స్వర్ణలత, మహేశ్వరి, గురునాథ్ తదితరులు హాజరయ్యారు. వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు శివశేఖర్, ఎమ్‌డీ షకీల్, సుకుమార్, విశ్వనాథ్, దయాకర్, రాజేంద్ర ప్రసాద్, కాశీనాథ్, పాండు, విజయ్, ప్రశాంత్, రాధేశ్యామ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం అతిథులను సత్కరించి సంఘ కార్యకలాపాలపై చర్చించారు.

# బీరంగూడలో మహిళలకు అవగాహన కార్యక్రమం – బేటీ బచావో, బేటీ పడావో చైతన్య సభ





బీరంగూడ, ఫిబ్రవరి 13 (సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ. సంగమేశ్వర్): సంగారెడ్డి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికార కేంద్రం ఆధ్వర్యంలో 'బేటీ బచావో – బేటీ పడావో' కార్యక్రమంలో భాగంగా బీరంగూడలోని శక్తి సదన్‌లో టైలరింగ్ శిక్షణ పొందుతున్న మహిళలకు అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా సంస్థ (డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ) సభ్యురాలు శ్రీమతి సౌజన్య గారు మహిళల హక్కులు, భద్రత, ఉద్యోగ ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నివారణ (పోష్ చట్టం), గృహ హింస (డీవీ చట్టం), బాలల లైంగిక నేరాల నివారణ (పోక్సో), సైబర్ నేరాలు, సైబర్ మోసాలు, పేరెంటల్ కేర్, ఆర్థిక స్వావలంబన వంటి అంశాలపై అవగాహన కల్పించారు.అదేవిధంగా స్వధార్ గృహ నివాసితులకు బీబీబీపీ సాధికారత కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శక్తి సదన్ ఇంచార్జి సుజాత, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ పల్లవి, జి.ఎస్. విశాల, ఇతర అధికారులు, సిబ్బంది మరియు మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమం సుసంపన్నంగా ముగిసింది.

# నాలుగు లేబర్ కోడ్స్ రద్దు కోసం దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మె




ఆందోల్, సందేశం టైమ్స్, సంగారెడ్డి, ఫిబ్రవరి 13: కార్మిక హక్కులను కాలరాస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ (కార్మిక చట్టాలు) రద్దు చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12, 2026న సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయి. సమ్మెలో కార్మికులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాల్సిన అవసరం, అలాగే ఆశా, అంగన్వాడీ, వీవోఏ, గ్రామపంచాయతీ సిబ్బంది, మధ్యాహ్న భోజన కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కాంట్రాక్ట్ మరియు అవుట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిన డిమాండ్లు ఉంచబడ్డాయి.సీఐటీయూ ఆందోల్ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్ ఈ సమ్మె విజయవంతం కావాలని పిలుపునిచ్చారు. ఆందోల్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో సీఐటీయూ, ప్రజాసంఘాల కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ప్రతి మండలంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించి ఉదయం 11 గంటలలోపు జోగిపేట్ మార్కెట్ యార్డ్‌కు చేరుకుని ఐక్య నిరసనలో పాల్గొనాలని ఆయన సూచించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని డి. విద్యాసాగర్ పిలుపునిచ్చారు.

# మహిళా ఐక్యత సేవా కేంద్ర భవనం టేక్మాల్‌లో ప్రారంభం"



మెదక్, ఫిబ్రవరి 13 (సందేశం టైమ్స్): టేక్మాల్‌లో మహిళా ఐక్యత సేవా కేంద్రం భవనానికి శుభారంభంగా ముగ్గు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్, మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య, టౌన్ అధ్యక్షులు భక్తుల కిషోర్, సహకార సంఘం మాజీ డైరెక్టర్ ఆశీలి సాగర్ హాజరయ్యారు. వార్డ్ సభ్యురాలు నాగులపల్లి ప్రభావతి, రాజుగౌడ్, భోగం విరయ్య, మెరుగు బాలకృష్ణ, భోగం వెంకటేశం, ఏపీఎం గోపాల్, సీసీ బాబురావు, వీవోఏ అంజలిదేవి, మంజుల, వడ్ల చెండు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా మహిళా సంఘ సభ్యులు మంజుల, దొడ్ల మోహన్, మంగలి శివమల్లయ్య, కుమ్మరి ధనంజయ్య, చాకలి యాదయ్య, అత్కూరి ధనం, సాయి శేషుగౌడ్ తదితరులు కూడా పాల్గొని ముగ్గు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

# సిర్గాపూర్‌లో నామకరణ మహోత్సవం... చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



సిర్గాపూర్, ఫిబ్రవరి 13 (సందేశం టైమ్స్, నారాయణఖేడ్ నియోజకవర్గం ఇంచార్జి టి. చంద్రశేఖర్): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రానికి చెందిన వడ్ల భూమయ్య గారి మనుమని నామకరణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారి ఆరోగ్యంగా, ఆయుష్షుతో ఎదిగి కుటుంబానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రావు పాటిల్, పరమేష్, రాజు, శంకర్ పటేల్, చింటూ నరేష్, బ్రహ్మం, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులు అతిథులను సత్కరించి కృతజ్ఞతలు తెలుపగా, కార్యక్రమం సంతోష వాతావరణంలో ముగిసింది.



# మైనర్ బాలికపై అత్యాచారం: నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

సందేశం టైమ్స్, సంగారెడ్డి జిల్లా సురక్ష ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 2019లో నమోదైన మైనర్ బాలిక అపహరణ మరియు అత్యాచారం కేసులో (క్రైమ్ నం. 04/2019) నిందితుడు వడ్డెరాజుకు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ.10,000/- జరిమానా విధిస్తూ గౌరవ స్పెషల్ పోక్సో కోర్ట్ జడ్జ్ శ్రీమతి కె. జయంతి గారు గురువారం తీర్పునిచ్చారు. పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామానికి చెందిన ... 2012లోని సెక్షన్లు 5(I), 6 ప్రకారం ఈ శిక్ష ఖరారు చేస్తూ, జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఒక సంవత్సరం సాధారణ శిక్ష అనుభవించాలని జడ్జి గారు స్పష్టం చేశారు. ఈ కేసులో సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ బి. సురేందర్ రెడ్డి, దర్యాప్తు అధికారులు ఎ. మోహన్ రెడ్డి, పి. శ్రీధర్ రెడ్డి, ప్రస్తుత ఎస్‌హెచ్‌ఓ ఎన్. లవకుమార్, భరోసా లీగల్ టీమ్ కోర్ట్ డ్యూటి అధికారి బి. భాస్కర్,

# 18 లక్షల మెట్రిక్ టన్నుల అదనపు ధాన్యం తీసుకోండి : కేంద్రానికి సీఎం రేవంత్ విజ్ఞప్తి

ఢిల్లీ, ఫిబ్రవరి 12 (సందేశం టైమ్స్ బ్యూరో): వానాకాలం పంటకు (2025-26 సీజన్) సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా సేకరించిన 18 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఎఫ్‌సీఐ ద్వారా సేకరించాలని, అలాగే యాసంగి ధాన్యం సేకరణ గడువును మరో రెండు నెలలు పొడిగించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం ఢిల్లీలో కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే అనుమతించిన 53.73 లక్షల మెట్రిక్ టన్నులకు మించి భారీగా పంట దిగుబడి వచ్చినందున, అదనంగా సేకరించిన 18 ఎల్‌ఎంటీ ధాన్యాన్ని 10 శాతం నూకతో ఎఫ్‌సీఐ ... శాతం నూకతో అదనంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ మిల్లింగ్‌కు అనుమతినివ్వాలని వారు కేంద్ర మంత్రిని కోరారు. అంతేకాకుండా, 2024-25 వానాకాలం కస్టమ్స్ మిల్లింగ్ రైస్ గడువును ఫిబ్రవరి 28 నుంచి మరో రెండు నెలల పాటు పొడిగించాలని, 2014-15 వానాకాలంలో ఎఫ్‌సీఐకి సరఫరా చేసిన బియ్యానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.1,468.94 కోట్ల బకాయిలను, అలాగే ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యం బకాయిలు రూ.343.27 కోట్లను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు; ఈ సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ అదనపు డైరెక్టర్ రోహిత్ సింగ్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయకర్త డాక్టర్




## ఎదులాపురం మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్.. పెత్తండ పరిసరాల్లో 144 సెక్షన్ అమలు

సందేశం టైమ్స్, ఖమ్మం రూరల్ పోలీస్ ప్రతినిధి: ఎదులాపురం మున్సిపల్ ఎన్నికలు - 2026 ఓట్ల లెక్కింపును పురస్కరించుకుని రేపు, అనగా ఫిబ్రవరి 13వ తేదీన ఖమ్మం రూరల్ మండలం పెత్తండలోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్ వద్ద ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్ పరిధిలో 163 BNSS (సెక్షన్-144) అమలులో ఉంటుందని ఖమ్మం రూరల్ పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. కౌంటింగ్ సెంటర్ పరిసర ప్రాంతాల్లో ప్రజలు గుమిగూడటం, నినాదాలు చేయడం, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం పూర్తిగా నిషేధించబడినదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేంద్రంలోకి కేవలం అభ్యర్థులు మరియు అనుమతి పొందిన ఏజెంట్లకు మాత్రమే ప్రవేశం ఉంటుందని, సెల్ ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అలాగే పట్టణ పరిధిలో విజయోత్సవ ర్యాలీలు, డీజే సౌండ్ వ్యవస్థలు, టపాకాయలు పేల్చడం వంటివి పూర్తిగా నిషేధించబడ్డాయని, ఫిబ్రవరి 16వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు పేర్కొన్నారు.

## ఉద్యమకారుల ఆత్మ గౌరవ సభలో ప్రత్యేక ఆకర్షణగా ఖమ్మం ఉద్యమకారులు



సందేశం టైమ్స్, ఖమ్మం బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్ మహా నగరంలోని ఆర్.టి.సి కళ్యాణ మండపంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యమకారుల ఆత్మ గౌరవ సభలో ఖమ్మంకు చెందిన ఉద్యమకారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తొలి మరియు మలి దశ ఉద్యమకారుడు బత్తుల సోమయ్య నేతృత్వంలో సుమారు 50 మంది ఉద్యమకారులు ప్రత్యేక వాహనాల్లో తరలివచ్చి, ఆర్.టి.సి కళ్యాణ మండపం వద్ద గాంధీ టోపీలు మరియు ఉద్యమకారుల డిమాండ్లతో కూడిన ప్లకార్డులు ధరించి ర్యాలీ నిర్వహించారు. ఆ సమయంలో అక్కడ దేశవ్యాప్త సమ్మె జరుగుతున్నప్పటికీ, ఖమ్మం ఉద్యమకారుల వినూత్న వస్త్రధారణ మరియు క్రమశిక్షణతో కూడిన ర్యాలీ అక్కడి పోలీస్ అధికారులతో పాటు సమ్మె చేస్తున్న కార్మికుల దృష్టిని సైతం విశేషంగా ఆకర్షించింది. ఈ వినూత్న ప్రదర్శనకు రూపకల్పన చేసిన బత్తుల సోమయ్యను తోటి ఉద్యమకారులు మరియు నాయకులు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు

## సాంకేతిక సేవలలో భారత్ ప్రపంచ అగ్రగామి: 2035 నాటికి $850 బిలియన్ల లక్ష్యంతో నితి ఆయోగ్ భారీ రోడ్‌మేప్




హైదరాబాద్, సందేశం టైమ్స్ (రిపోర్టర్: శెట్టి వెంకటేష్): భారత దేశాన్ని ప్రపంచ సాంకేతిక కేంద్రంగా మార్చే దిశగా నితి ఆయోగ్ 'ఫ్రంటియర్ టెక్ హబ్' ఒక చారిత్రాత్మక వ్యూహాన్ని ఆవిష్కరించింది; "ఇండియాస్ టెక్నాలజీ సర్వీసెస్ – రీ-ఇమాజినేషన్ అహెడ్" పేరుతో రూపొందించిన పదేళ్ల సమగ్ర రోడ్‌మేప్‌ను కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పియుష్ గోయల్ గురువారం అధికారికంగా విడుదల చేశారు. ఈ నివేదిక ప్రకారం ప్రస్తుతం దాదాపు $265 బిలియన్ల స్థాయిలో ఉన్న భారత సాంకేతిక సేవల రంగం, 2035 నాటికి $750 నుండి $850 బిలియన్లకు చేరుకుంటుందని అంచనా వేశారు. 'విక్షిత్ భారత్ 2047' విజన్‌లో భాగంగా రూపొందించిన ఈ ప్రణాళికలో కృత్రిమ మేధస్సు (AI) అత్యంత కీలక పాత్ర పోషించనుంది. శ్రమ ఆధారిత సేవల నుండి మేధో సంపత్తి (IP) మరియు ఏఐ-నేటివ్ (AI-native) వ్యవస్థల రూపకల్పన వైపు పరిశ్రమ మళ్లాల్సిన అవసరాన్ని ఈ రోడ్‌మేప్ నొక్కి చెప్పింది. కేవలం గ్లోబల్ సర్వీస్ ప్రొవైడర్‌గా మాత్రమే కాకుండా, ప్రపంచానికి అధునాతన డిజిటల్ వ్యవస్థలను నిర్మించే దేశంగా భారత్ ఎదగాలని నివేదిక పేర్కొంది; ఈ కార్యక్రమంలో MeitY సెక్రటరీ శ్రీ S. కృష్ణన్, DG (DMEO) శ్రీమతి నిధి చిబ్బర్ మరియు నితి ఆయోగ్ డిస్టింగ్విష్డ్ ఫెలో శ్రీమతి దేబ్జాని ఘోష్ తదితరులు పాల్గొన్నారు. పూర్తి రోడ్‌మేప్ వివరాల కోసం నితి ఆయోగ్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.



## ఐఐటీ హైదరాబాద్‌లో 'N-Gen' తపాల కార్యాలయాన్ని సందర్శించిన ఐపీఓఎస్ అధికారుల బృందం

సంగారెడ్డి, ఫిబ్రవరి 12 (సందేశం టైమ్స్ బ్యూరో): ఐఐటీ హైదరాబాద్ (IITH) ప్రాంగణంలోని అత్యాధునిక 'N-Gen' తపాల కార్యాలయాన్ని ఇండియన్ పోస్టల్ సర్వీస్ (IPoS)కు చెందిన తొమ్మిది మంది ప్రొబేషనరీ అధికారుల ప్రతినిధి బృందం గురువారం సందర్శించింది. భారత దేశానికి చెందిన ఏడుగురు, భూటాన్ రాయల్ గవర్నమెంట్ నుండి ఇద్దరు అధికారులతో కూడిన ఈ బృందం, సంప్రదాయ తపాల అనుభవాన్ని ఆధునిక సాంకేతికతతో మేళవించి తీర్చిదిద్దిన తీరును కొనియాడారు. ఈ సందర్భంగా అధికారులు ఐఐటీ డిజైన్ బృందంతో సమావేశమై, పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో డిజైన్ థింకింగ్‌ను ఎలా ఉపయోగించవచ్చో చర్చించడమే కాకుండా, కార్యాలయంలోని వాస్తుశిల్ప సమన్వయం మరియు కళాత్మక గోడచిత్రాలను (మ్యూరల్స్) ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఈ బృందం TiHAN (టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ ఆన్ అటానమస్ నావిగేషన్)ను సందర్శించి, డ్రోన్ల ద్వారా తపాల వస్తువుల డెలివరీ వ్యూహాలపై చర్చలు జరిపారు. చివరగా ఐఐటీ హైదరాబాద్ లోని నాలెడ్జ్ రిసోర్స్ సెంటర్ (KRC) కేంద్రీయ గ్రంథాలయాన్ని సందర్శించిన అధికారులు, అక్కడి వినూత్న శీతలీకరణ తత్వం మరియు భవన నిర్మాణ శైలిని చూసి ముగ్ధులయ్యారు.



## సూర్యాపేటలో ఆహార వ్యాపారులకు FoSTaC శిక్షణ కార్యక్రమం

ఫిబ్రవరి 13 (సందేశం టైమ్స్, సూర్యాపేట జిల్లా ప్రతినిధి): సూర్యాపేట ఫుడ్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని హోటల్ బాలాజీ గ్రాండ్‌లో 31 మంది హోటల్ కేటరర్లు మరియు ఆహార వ్యాపార నిర్వాహకులకు FSSAI గుర్తింపు పొందిన FoSTaC (Food Safety Training & Certification) శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఆహార పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత ప్రమాణాలు, ఆహార భద్రతా నిబంధనలు మరియు కల్తీ నివారణపై అవగాహన కల్పించడం ద్వారా ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శ్రీ బి. ప్రభాకర్ మరియు ట్రైనర్ శ్రీ చాగంటి ఆంజనేయులు సమన్వయం చేసిన ఈ శిక్షణలో ఆహార పదార్థాల నిల్వ, క్రాస్ కంటామినేషన్ నివారణ, వంటశాల నిర్వహణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ మాట్లాడుతూ, వ్యాపారులు తప్పనిసరిగా FSSAI లైసెన్స్ కలిగి ఉండాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆహార కల్తీ లేదా నిబంధనల ఉల్లంఘనలు గమనించిన పక్షంలో ప్రజలు జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి శ్రీ బి. ప్రభాకర్ గారిని 91332 91926 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

## ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి సుస్థిర లక్ష్యాలే బాట: గువహటిలో నితి ఆయోగ్ కీలక వర్క్‌షాప్



సందేశం టైమ్స్ (రిపోర్టర్: శెట్టి వెంకటేష్): సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (SDG) సాధనలో జిల్లా స్థాయి ప్రణాళికలను బలోపేతం చేయడమే లక్ష్యంగా నితి ఆయోగ్ అస్సాంలోని గువహటిలో 'స్టేట్ సపోర్ట్ మిషన్' కింద నార్త్ ఈస్టర్న్ రీజియన్ (NER) వర్క్‌షాప్‌ను నిర్వహించింది; ఈ కార్యక్రమంలో ఎనిమిది ఈశాన్య రాష్ట్రాలకు చెందిన సీనియర్ అధికారులు, కేంద్ర మంత్రిత్వ శాఖల ప్రతినిధులు మరియు సామాజిక సంస్థలు పాల్గొని స్థానిక స్థాయిలో అభివృద్ధి ఫలాలను ప్రజలకు చేరవేసే మార్గాలపై చర్చించారు. అస్సాం రవాణా మరియు బోడోలాండ్ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ చరణ్ బోరో ఈ సమావేశాన్ని ప్రారంభిస్తూ, ఎస్డీజీల విజయం అనేది జిల్లా మరియు కమ్యూనిటీ స్థాయిలలో ప్రజల జీవితాలలో కనిపించే కొలవదగిన మార్పుగా ఉండాలని ఆకాంక్షించారు. నితి ఆయోగ్ సభ్యులు (ఆరోగ్యం) డాక్టర్ వి.కె. పాల్ మాట్లాడుతూ, లక్ష్యాల సాధనలో జిల్లాల పాత్ర కీలకమని, ఈశాన్య ప్రాంత జిల్లా ఎస్డీజీ సూచిక (NER District SDG Index) అనేది ప్రాధాన్యతలను గుర్తించడానికి మరియు కలుపుకొని పోయే అభివృద్ధిని ప్రోత్సహించడానికి ఒక శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. ఈ సదస్సులో అస్సాం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కోట, నార్త్ ఈస్టర్న్ కౌన్సిల్ సెక్రటరీ శ్రీ సతీందర్ భల్లా, మరియు UNDP ప్రతినిధి డాక్టర్ ఏంజెలా లుసిగి తదితరులు పాల్గొని డేటా ఆధారిత పాలన మరియు అంతర్-విభాగాల సమన్వయం ద్వారా ఈశాన్య ప్రాంతంలో వేగవంతమైన పురోగతిని సాధించవచ్చని స్పష్టం చేశారు. నితి ఆయోగ్ యొక్క సహకార ఫెడరలిజం మరియు సాక్ష్యం-ఆధారిత పరిపాలన పట్ల తన నిబద్ధతను ఈ వర్క్‌షాప్ పునరుద్ఘాటించింది.

పత్రిక పేరు : సందేశం టైమ్స్ (Sandesham Times) రిజిస్ట్రేషన్ నం. : TGTEL/25/A0348 , టైటిల్ కోడ్ : Sandhesham Times.ప్రచురణ స్థలం :3- 82 వాయిల సింగారం, అనంతగిరి మండలం,సూర్యాపేట జిల్లా, తెలంగాణ – 508206, ప్రచురణకర్త (Publisher): మద్దినేని నాగేశ్వర రావు, సంపాదకులు (Editor) : కాసే అమృత,మొబైల్ : 9052045435, ఈ-మెయిల్ : sandeshamtimes@gmail.com, వెబ్‌సైట్ : www.sandeshamtimes.com,ముద్రణ (Printed at) : సండే ప్రింటింగ్ ప్రెస్ (Sunday Printing Press)3-4297, సరస్వతి కాంప్లెక్స్, SVN కాలనీ, గుంటూరు,ఆంధ్రప్రదేశ్ – 522006.